క్లుప్తంగా

దేవుని గుట్టపై వరదపాశం

ములుగు రూరల్ : మండలంలోని కొత్తూరు దేవునిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద ఈ నెల 21న వరదపాశం కార్యక్రమం నిర్వహిస్తున్నామని దేవస్థాన కమిటీ చైర్మన్ వీరమనేని కిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొలకరి వర్షాలు సమృద్ధిగా పడి మంటలు బాగా పండాలని ప్రతి ఏటా వరదపాశం కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. స్వామి వారికి నైవేద్యం వండి రాతిబండలపై ఉంచి వరద పాశాన్ని నాలుకలతో తినడం ఆనవాయితీ అని అన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

దోమల మందు పిచికారీ



దోమల మందు పిచికారీ చేయిస్తున్న హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్

కన్నాయిగూడెం : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సిబ్బంది సర్వాయి గ్రామ పంచాయతీలోని భూపతిపురంలో దోమల మందు పిచికారీ చేశారు. గ్రామంలోని ప్రతీ ఇంటిలో హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ సిబ్బందితో కలిసి దోమల మందును పిచికారీ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రోడ్లపై పశువులు.. బందెలదొడ్డికి తరలింపు



బందెలదొడ్డికి పశువులను తరలిస్తున్న జీపీ సిబ్బంది

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై వాహనాలకు అడ్డుగా పడుకొని రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న పశువులను గ్రామ పంచాయతీ సిబ్బంది బుధవారం రాత్రి బందెలదొడ్డికి తరలించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు. ప్రజల అవసరాల నిమిత్తం, వారి రక్షణ కోసం రోడ్లపై వాహనాలకు, బాటసారులకు అడ్డుగా పడుకొని ప్రమాదాలకు కారణం అవుతున్నాయని అనేక ఫిర్యాదులు వచ్చాయన్నారు. దీంతో వాటిని బందెల దొడ్డికి తరలించినట్లు ఆమె తెలిపారు.

దరఖాస్తుదారులకు తప్పని తిప్పలు



ఎండలో నిలబడ్డ రైతులు

కన్నాయిగూడెం: మండలంలోని బుట్టాయిగూడెం వద్ద భూ భారతి అమలులో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో దరఖాస్తుదారులకు తిప్పలు తప్పలేదు. గ్రామసభ వద్ద ఎలాంటి వసతులు ఏర్పాటు చేయకపోవడంతో దరఖాస్తు చేసుకోవడం కోసం వచ్చిన రైతులకు మండుటెండలో నిలబడ్డారు. కనీసం నీడ, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన అధికారులు చేతులెత్తేసి ముఖం చాటేశారు. కనీసం అధికారులు ఎండకు ఒక టెంటు, తాగడానికి నీరు ఏర్పాటు చేస్తే బాగుండని అభిప్రాయ పడ్డారు.

పుట్టిన రోజున మొక్క నాటండి



మొక్కలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

వాజేడు : ప్రతీ ఒక్కరు తమ పుట్టిన రోజున ప్రతీ సంవత్సరం ఒక మొక్కను నాటాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు అన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి 60 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ కాలుష్యాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. స్వచ్ఛమైన గాలితోనే ప్రాణకోటి మనుగడ ఆ ధారపడి ఉందన్నారు. కార్యక్రమంలో స్వరూప్ సింగ్, మల్లయ్య,ఆనంద్, శ్రీకాంత్, కుమార్‌బాబు, ప్రభాకర్, రాజ్యలక్ష్మి, రాజేష్, అమాజీ రాణి పాల్గొన్నారు.

కంపు కొడుతున్న పల్లెలు

- మొక్కుబడిగా పారిశుద్ధ్య పనులు
- డంపింగ్ యార్డులుగా రహదారులు
- పట్టించుకోని అధికారులు

గోవిందరావుపేట : పారిశుద్ధ్య చర్యలు లేక పల్లెలు కంపు కొడుతున్నాయి. గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయింది. మరికొన్ని గ్రామాల్లో రహదారులు డంపింగ్ యార్డులుగా మారిపోయాయి. ఎక్కడ పడితే అక్కడ మురుగు నీరు నిలిచి దుర్వాసన వెదజల్లుతుంది. 20 రోజుల కిందట కురిసిన వర్షాలకు రోడ్ల పైన నీరు నిలిచి దోమలకు ఆవాస కేంద్రంగా మారాయి. గ్రామాలు చెత్త చెదారంతో, దోమలతో నిండి ఉన్నాయి. దోమల నిర్మూలనకు ఫాగింగ్ చేయాల్సిన వారే కరువయ్యారు. పట్టించుకోవాల్సిన అధికారులు పల్లెలవైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో చాలా చోట్ల డ్రెయినేజీలు నిర్మించకుండానే సీసీ రోడ్లు నిర్మించడంతో రోడ్లపై నుంచే మురుగునీరు ప్రవహిస్తుంది. ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు సమయం కేటాయించి పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



చల్వాయిలో నీరు నిల్వ ఉండడంతో పేరుకుపోయిన చెత్త, ఫంగస్



పస్రాలో రోడ్డు పక్కనే చెత్త



గోవిందరావుపేటలో సైడ్ డ్రెయిన్ నుంచి చెత్త తీసి రోడ్డుపై వదిలేసిన జీపీ సిబ్బంది

ప్రత్యేక అధికారులు దృష్టి అంతంత మాత్రమే

సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి ఏడాదికి పైగా కావడంతో గ్రామ సమస్యల పై ప్రత్యేక అధికారుల దృష్టి ప్రత్యేకంగా ఏమీ లేదని, వారు సందర్శించిన సందర్భాలు కూడా ఏమి లేవని గ్రామస్తులు వాపోతున్నారు. కాలనీల్లో పెరిగిన పిచ్చిచెట్లు దోమలకు, విషపురుగులకు ఆవాసంగా మారి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. గ్రామాభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించి సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సైడ్ కాల్వలు నిర్మించాలి



మండలంలోని గ్రామాలు చెత్త చెదారంతో నిండి ఉన్నాయి. గ్రామ కార్యదర్శులు, అధికారులు పట్టించుకోవడం లేదు. సైడ్ డ్రెయినేజీలు నిర్మించక పోవడంతో నీరంతా నిల్వగా చేరి దోమలకు ఆవాసంగా మారుతున్నాయి. సైడ్ కాల్వల నిర్మాణం వెంటనే చేపట్టాలి.

– మల్యాల ప్రకాష్, గోవిందరావుపేట

పారిశుద్ధ్య పనులు చేయిస్తాం



మండలంలోని గ్రామాల్లో ఏమైనా పారిశుద్ధ్య లోపాలు ఉంటే సవరించుకుంటాం. వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్యంపై ఎక్కువ శ్రద్ధ పెట్టి పనులు చేయిస్తాం. డ్రైడే ఫ్రైడే పై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం. పనులు చేయించడానికి గ్రామ పంచాయతీల్లో ఫండ్ లేక కూడా ఇబ్బందులు పడుతున్నాం.

– ఎం.మమత, ఎంపీడీఓ

జాగ్రత్తలు తీసుకోవాలి



ఇంటి చుట్టూ నీరు నిల్వకుండా చూసుకోవాలి. పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి. దోమకాటుతో మలేరియా, డెంగీ వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి రక్త నమూనాలు సేకరిస్తాం.

– డాక్టర్ చంద్రకాంత్, మండల వైద్యాధికారి

ఎరువుల ట్రాక్టర్ పట్టుకున్న అధికారులు

- విచారణ చేసి అప్పగించిన ఏఓ, ఎస్సై

వాజేడు: మండలంలోని చెరుకూరు వద్ద జాతీయ రహదారి పక్కన నిలిపి ఉన్న ఎరువుల ట్రాక్టర్ అనుమానాస్పదంగా కనిపించడంతో వ్యవసాయ, పోలీసు శాఖల అధికారులు మంగళవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ఎరువులతో ఉన్న ట్రాక్టర్‌లోని ఎరువుల బస్తాలు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి తరలిస్తున్నారేమో అనే అనుమానంతో ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బుధవారం ఉదయం ఏఓ ముంజ మహేష్, ఎస్సై జక్కుల సతీష్‌లు పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించారు. చెరుకూరు గ్రామానికి చెందిన కాటం రాజు అనే రైతు తన వ్యవసాయ అవసరాల కోసం ఏటూర్‌నాగారంలోని గ్రోమోర్ కేంద్రంలో 46 బస్తాల యూరియా, 33 బస్తాల మెగా పవర్ కొనుగోలు చేసినట్లు విచారణలో తేలినట్లు ఏఓ తెలిపారు. తన అవసరాల కోసమే బస్తాలను కొనుగోలు చేసినట్లు తెలియడంతో ఆ బస్తాలను రాజు ఇంటి వద్ద దిగుమతి చేయించి అతనికి అప్పగించారు.



రైతు ఇంటి వద్ద దిగుమతి చేసిన ఎరువుల బస్తాలు

నియామకం

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం ఎడపల్లి, సూరారం గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖను ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం నియమించారు. ఎడపల్లి అధ్యక్షుడిగా చేకుర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చేకూర్తి రాజలింగయ్య, కార్యదర్శిగా చేకూర్తి రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా చేకూర్తి రాజయ్య, కోశాధికారిగా ఆయిల్ల మహేష్, సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఆయిల్ల అశోక్, ప్రధాన కార్యదర్శిగా మండపల్లి విష్ణు, కార్యదర్శిగా మీసాల సాంబం, కోశాధికారిగా జిల్లెల అజయ్, ప్రచార కార్యదర్శిగా జిల్లేల రాజులను ఎన్నుకున్నారు. ఈ మేరకు వారికి నియామక పత్రాలు అందజేశారు.

డీఈఓపై చర్య తీసుకోవాలి

భూపాలపల్లి అర్బన్: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో మామూళ్లు వసూళ్లు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారిని సస్పెన్షన్ చేయాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు వినయ్ బుధవారం ఒక ప్రకటనలో ఉన్నాతాధికారులను డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై మూడు రోజుల క్రితం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుపై విచారణ చేపట్టకుండా దీనికి వ్యతిరేకంగా సంబంధిత పాఠశాల చైర్మన్‌తో కుమ్మక్కై, తన పేరును చైర్మన్‌కు తెలిపినట్లు పేర్కొన్నారు. దీంతో సంబంధిత యాజమాన్యం తనను బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. యాజమాన్యం నుంచి లక్షలాది రూపాయలు లంచం తీసుకొని పాఠశాలను తనిఖీ చేయడం లేదని ఆరోపించారు.

దేశంలో కులగణన నిర్వహించాలి

- జీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

భూపాలపల్లి రూరల్: దేశంలో 2025 సంవత్సరంలోనే కులగణన నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేవారు బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకట్రాములు మాట్లాడుతూ బీసీ సంఘాలు నిర్వహించిన పోరాటాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణనకు ఆమోదించి గెజిట్ ప్రకటన చేసిందన్నారు. 2021లో జరగాల్సిన జనగణన కుంటి సాకులతో వాయిదా వేసిన కేంద్ర ప్రభుత్వం 2027లో నిర్వహిస్తామని చెప్పడం బీసీలను మోసం చేయడమే అన్నారు. 2025లోనే జనగణన పూర్తి చేసి బీసీలపై చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మహిళా రిజర్వేషన్‌లో బీసీ కోటా నిర్ణయించాలన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు కేటా యించి బీసీల అభివృద్ధికి సంక్షేమానికి ఖర్చు పె ట్టాలని అన్నారు. సమావేశంలో భీమనాదుని సత్యనారాయణ, కుమారస్వామి, పనస ప్రసాద్, సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వేముల శ్రీకాంత్, సతీష్, రమేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకట్రాములు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

కాటారం: మండలంలోని మద్దులపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వంసరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్కులను బుధవారం ప్రధానోపాధ్యాయుడు అజ్మీరా గోపినాయక్ పంపిణీ చేశారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేపాల వేణు గోపాల్, పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు అందజేస్తున్న ఉపాధ్యాయులు

మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడమే లక్ష్యం

- అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెనియర్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు అసోసియేటివ్ దుహిత

ఏటూరునాగారం: మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెనియర్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు అసోసియేటివ్ దుహిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు వ్యాపారం, మార్కెటింగ్, స్వయం ఉపాధిపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి దుహిత హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక బృందాల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రెనియర్ ఆఫ్ ఇండియా ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న రైసింగ్ అండ్ యాక్సరేలేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్‌లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)లతో సంయుక్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మార్కెటింగ్ శిక్షణ ఇచ్చామన్నారు. ఔత్సాహిక మహిళలకు 15 రోజుల పాటు పరిశ్రమల నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెలకువలను నేర్పిస్తున్నామన్నారు. పరిశ్రమల సందర్శన, బ్యాంకుల ద్వారా రుణం ఇప్పిస్తామని తెలి పారు. కార్యక్రమంలో డీపీఎం గోవింద్ చౌహన్, మడుగూరి నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



స్వయం సహాయక సంఘాలకు అవగాహన కల్పిస్తున్న దుహిత

ముగిసిన దరఖాస్తుల గడువు

మంగపేట: భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఈనెల 3 నుంచి 16 వరకు రెవెన్యూ గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. సదస్సుల్లో దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు తహసీల్దార్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకునేందుకు బుధవారం వరకు అవకాశం కల్పించారు. దీంతో చివరి రోజు వివిధ భూసమస్యల పరిష్కారం కోసం వందలాది మంది రైతులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయంలో ఆయా రెవెన్యూ గ్రామాల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో దరఖాస్తులను అందజేశారు. చివరి రోజు వరకు మండలంలోని 24 రెవెన్యూ గ్రామాలకు చెందిన 5,493 దరఖాస్తులు వచ్చాయని ఆయా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందపరిచినట్లు తహసీల్దార్ తోట రవీందర్ తెలిపారు. భూసమస్యలపై వచ్చి ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు లోబడి పరిష్కరించనున్నట్లు అధికారులు తెలిపారు. గురువారం నుంచి భూసమస్యల పరిష్కారం కోసం స్థానిక మీసేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. సదస్సుల్లో వచ్చి దరఖాస్తులపై భూసమస్యలను ఆగస్టు 15 వరకు పరిష్కరించబడుతుందని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.



భూసమస్యలపై ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు అందజేస్తున్న రైతులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను చేర్పించాలి

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కావ్య

ములుగు రూరల్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడేళ్లు నిండిన పిల్లలను చేర్పించి నమోదు సంఖ్యను పెంచాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కావ్య అన్నారు. బుధవారం ప్రేమ్‌నగర్‌లో అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని అన్నారు. ఆహ్లాదకరంగా, ఆటాపాటలతో విద్యను అందిస్తామని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం పిల్లలకు నూతనంగా ఎగ్ బిర్యాని ప్రవేశపెట్టిందని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సుగుణ, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కావ్య

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి



ఎస్ఎస్‌తాడ్వాయి : విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి



కన్నాయిగూడెం : హెల్మెట్ పై అవగాహన కలిస్తున్న ఎస్సై వెంకటేష్

ఎస్ఎస్‌తాడ్వాయి/ఏటూరునాగారం/గోవిందరావుపేట/కన్నాయిగూడెం/వెంకటాపురం(ఎం) : సైబర్ నేరాలపై విద్యార్థినులకు అవగాహన కలిగి ఉండాలని తా డ్వాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వెంకటాపురం(ఎం) ఎస్సై లు శ్రీకాంత్‌రెడ్డి, రాజ్‌కుమార్, అచ్చ కమ లాకర్, వెంకటేష్, చల్లా రాజు అన్నారు. బుధవారం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలోని విద్యార్థినులకు పోలీస్‌స్టేషన్‌ల్లో సైబర్ నేరాలు, పోక్సో చట్టం, రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనార్థాలు, సెల్‌ఫోన్‌ల వినియోగంపై, సోషల్ మీడియా, పోలీసుల విధి నిర్వహణ పని తీరుపై అవగాహన కల్పించారు. కేసుల నమోదు వివరాలను విద్యార్థినులకు ఆయన వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులతోపాటు గ్రామాల్లోని ప్రజలకు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థినులు కష్టపడి ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించాలన్నారు. పోలీస్ స్టేషన్ సందర్శించిన విద్యార్థినులకు జ్ఞాపకంగా కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా విద్యార్థినులందరికీ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. అలాగే ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని అన్నారు. ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి, రొయ్యూర్, ముళ్లకట్ట, రాంనగర్, శివాపురం, షాపెల్లి, శంకరాజుపల్లి, చెల్పాక గ్రామాల్లోని వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడుపాలని ఎస్సై కోరారు. ఒకే వాహనంపై ముగ్గురు కూర్చొని ప్రయాణించొద్దని తెలిపారు. అలాగే వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. కన్నాయిగూడెం మండలంలో ని పోలీసులు బుట్టాయిగూడెం వద్ద ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు చేశారు. కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



వెంకటాపురం(ఎం) : హెల్మెట్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై రాజు

ప్రజలకు భరోసా 'అభయమిత్ర'

- సీఐ బండారి కుమార్

వెంకటాపురం(కె) : ప్రజల భద్రత, భరోసా కోసం అభయ మిత్ర అనే కార్యక్రమాన్ని పోలీస్‌శాఖ చేపట్టిందని స్థానిక సీఐ బండారి కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఆవరణంలో కమ్యూనిటీ కనెక్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల భద్రతకు రక్షణ కల్పించే చట్టాలపై, సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గ్రామాల్లో ఎవరైన గంజాయి విక్రయించినా సేవించినా నేరం అని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయిస్తున్నా, సేవిస్తున్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. రైతులు లైసెన్స్ కలిగిన షాపుల్లోనే విత్తనాలు కోనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తాయని ఎవరూ వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని చెప్పారు. వాగుల్లో చేపల వేటకు ఎవరూ కూడా వెళ్లవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై కొప్పుల తిరుపతిరావు, ట్రెయినీ ఎస్సై సాయితేజ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురం(కె) : విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాస్

బాలబాలికలు చట్టాలపై అవగాహన ఉండాలి

ఏటూరునాగారం : బాలబాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని స్థానిక సీఐ అనుముల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇటీవల రూపొందించిన అభయ మిత్ర కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంపై వివరించారు. రోడ్డు భద్రత నియమాల విషయంలో వాహనదారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజ్‌కుమార్, ఎంఈఓ మల్లయ్య, హెచ్ఎం సాంబశివరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఏటూరునాగారం : మాట్లాడుతున్న సీఐ కుమార్

స్నేహితుడి కుటుంబానికి చేయూత

మొగుళ్లపల్లి: మండలంలోని కొర్కిశాలకు చెందిన ఇప్పకాల రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుమార్ శ్రీనుతో కలిసి 2007–08 పదో తరగతి చదువుకున్న బాల్య స్నేహితులు బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో బండారి ఓదెలు, తిప్పారపు సురేందర్, ల్యాండిగా రాజేందర్, జునుమల తిరుపతి, నాగలగని రాజేందర్, పోతుగంటి దశరథం ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు